A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 69 శనివారం - సెప్టెంబర్ 09 2023 పేజీలు 4. వేల :4 /

# నంద్యాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత నాది.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రానికి శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. మొదట నంద్యాల నియోజకవర్గ సరిహద్దుల దగ్గర నంద్యాల నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి ఎన్ఎండి ఫారుక్, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర మాజీ విత్తనాల సంస్థ చైర్మన్ ఏ వి సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ముస్తాక్ అహ్మద్ మరియు టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాజీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు కు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ సెంటర్, సంజీవ్ నగర్ గేట్, శ్రీనివాస్ సెంటర్ మీదుగా రాజ్ దియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభ వేదిక దగ్గరికి ర్యాలీగా చంద్రబాబుతో కలిసి వచ్చారు. మొదట మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లా డారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



# ఆళ్లగడ్డలో వైసీపీకి షాక్...

## - గోగిగి శెట్టి నరసింహారావు చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.







ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 8: ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం లో సీనియర్ వైసీపీ నేత గోగిశెట్టి నరసింహారావు తన అనుచరులు 2000 మందితో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. బనగానపల్లిలో ఈ కార్యక్రమం జరిగింది.

# 'స్కిల్ యూనివర్స్' పేరుతో డ్యాష్ బోర్డు ఏర్పాటు.

**-నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.**

**-ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలలో అధ్యాపక నియామకాలకు దిశానిర్దేశం**

**-విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 8:

'స్కిల్ యూనివర్స్' పేరుతో డ్యాష్ బోర్డు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. పులివెందుల న్యాక్ సెంటర్, పీఏడీఏ(పడ) యువతకు మరింత ఉపయోగపడేలా మంత్రి ఆదేశాలు ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో తీర్చిదిద్దుతోన్న ఈ డాష్ బోర్డును త్వరలోనే ఆవిష్కరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విజయవాడ ఆటోనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి బుగ్గన అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ట్రైనింగ్, ప్లేస్ మెంట్ లకు సంబంధించిన సమగ్ర సమాచారం యువతకు ఎప్పటికప్పుడు తెలిసేలా డాష్ బోర్డును తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఏపీఎస్ఎస్డీసీ, సీడ్యాప్, న్యాక్ సంయుక్త శిక్షణ వివరాలు పోర్టల్ లో అప్ లోడ్ చేసేలా కసరత్తు చేస్తున్నామన్నారు. రాష్ట్ర యువతీ, యువకులు నైపుణ్య శిక్షణ కోసం నమోదు చేసుకునే వారు, శిక్షణ దశలో ఉన్నవారు, శిక్షణ పూర్తి చేసుకున్నవారు, ఉద్యోగాల్లో ప్లేస్ అయినవారుబీ ఇలా సమగ్ర సమాచారం ఆన్ లైన్ పోర్టల్ లో అప్ డేట్ చేయనున్నట్లు మంత్రి వివరించారు. యువత నమోదు చేసిన వ్యక్తిగత వివరాలతో కరిక్యులమ్ వీటే(రెజ్యూమె) తయారయ్యే అత్యాధునిక వెసులుబాటు కల్పిస్తున్నట్లు డాష్ బోర్డు సౌకర్యాల గురించి నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మంత్రికి తెలిపారు. ఆధార్ లాగ్ ఇన్, కాప్చ పాస్ వర్డ్ తో ఎవరైనా సులభంగా లాగిన్ అయ్యేలా తీర్చిదిద్దుతున్నామని ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్ మంత్రి బుగ్గనకు వివరించారు. వెబ్ పోర్టల్ పై తుది కసరత్తు జరుగుతుందన్నట్లు తెలిపారు. వాటర్ మేనేజ్ మెంట్%ం%ప్లంబింగ్ స్కిల్ కౌన్సిల్ లో ఏపీఎస్ఎస్డీసీ సాధించిన అవార్డును మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ కార్యదర్శులు, ఎండీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను మంత్రి అభినందించారు.

సాంకేతిక విద్య, ఉపాధి శిక్షణపైనా మంత్రి బుగ్గన సమీక్ష

సాంకేతిక, నైపుణ్య విద్య నేర్చుకునే యువతీయువకులకు అధ్యాపకుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ల్యాబ్ టెక్నిషిన్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఆవశ్యకతే ప్రామాణికంగా ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగాల ప్రాధాన్యత తెలిసేలా ఒక నివేదిక అందించాలని ఉపాధి, శిక్షణ శాఖ, సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్లను మంత్రి బుగ్గన ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలు, హాస్టల్ లలో తక్షణం చేపట్టాల్సిన నియామకాల



వివరాలను టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నాగరాణి మంత్రి బుగ్గన దృష్టికి తీసుకెళ్లారు. అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్ల నియామకానికి చొరవ చూపాలని ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య మంత్రిని కోరారు. మంత్రి బుగ్గన సానుకూలంగా స్పందిస్తూ ..తన సూచనల మేరకు ఉద్యోగాలపై స్పష్టమైన జాబితా సిద్ధం చేయాలని మంత్రి బుగ్గన మార్గనిర్దేశం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సాంకేతిక విద్య శాఖ డైరెక్టర్ నాగరాణి, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ డాక్టర్ వినోద్ కుమార్, ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య, సీడ్యాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పార్థసారధి, ఏపీఎస్ఎస్డీసీ ఈడీ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 8:

నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా బైరెడ్డి శబరిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి అధికారికంగా నియమించడం జరిగింది. ఆనతి కాలంలోనే ఉన్నత పదవులను అధిరోహిస్తూ జిల్లా అధ్యక్షపదవికి ఎంపిక కావడం వలన నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయకూడదు?

-మంత్రి గుడివాడ అమర్నాథ్



దొంగ పనులు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయకూడదని మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. అందుకే రాజధాని పేరుతో రూ.118 కోట్లు తీసుకున్న చంద్రబాబుకు ఐటీ నోటీసులు జారీ అయ్యాయన్నారు. ఎలాంటి తప్పు చేయకుంటే పార్థసాని, శ్రీనివాస్‌లను దేశం ఎందుకు దాటించారో చెప్పాలన్నారు.చంద్రబాబుకు సహకరించిన దొంగలు ఎక్కడ దాక్కున్నా లాక్కొస్తామన్నారు. తనను అరెస్ట్ చేస్తారని చెబుతూ చంద్రబాబు సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు జారీ అయిన ఐటీ నోటీసులపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు.

## జీ20 సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుండడం గర్వంగా, అమితానందంగా ఉంది: - పవన్ కల్యాణ్

భారత్ లో రేపటి నుంచి రెండ్రోజుల పాటు ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సు జరగనుంది. సెప్టెంబరు 9, 10 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో ప్రపంచ దేశాధినేతలతో ఈ శిఖరాగ్ర సమావేశాలు జరగనున్నాయి. దీనిపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఏడాది జీ20 సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుండడం గర్వంగానూ, అమితానందంగానూ ఉందని తెలిపారు. భారత్ జీ20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 60 నగరాల్లో 200 సన్నాహక సమావేశాలు నిర్వహించారని పవన్ వెల్లడించారు. ఈ సన్నాహకాల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోని 1.5 కోట్ల మంది ప్రజలు భాగస్వాములయ్యారని, భిన్నత్వంలో ఏకత్వానికి ఇదే నిజమైన నిదర్శనం అని పేర్కొన్నారు. 'వసుధైక కుటుంబం' అనే స్ఫూర్తిని ఈ జీ20 సదస్సు చాటుతుందని ఆశిస్తున్నామని, ఈ సదస్సు ద్వారా తీసుకునే సానుకూల నిర్ణయాలు భారత్ కు మాత్రమే కాకుండా, యావత్ మానవాళికి ఉపకరించే విధంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. జీ20 సదస్సు నేపథ్యంలో తన తరఫున, జనసేన పార్టీ తరఫున ప్రధాని నరేంద్ర మోదీకి, ఆయన బృందంలోని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు

# ప్రజా వినతులకు తక్షణ పరిష్కారం చూపండి.

## -- మండల స్థాయి స్పందనలో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల/ గోస్పాడు, సెప్టెంబర్ 8:
మండల స్థాయిలో పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు సైతం కలెక్టరేట్ కు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మండల స్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలని సూచించిందని ఈ మేరకు స్వీకరించిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం గోస్పాడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా మండల స్థాయిలో పరిష్కరించే ప్రజా ఫిర్యాదులకు మరింత మెరుగైన సర్వీసులు అందించాలని అధికారులను సూచించారు. సాధ్యమైనంతవరకు స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించి అర్జీదారుల్లో సంతృప్త స్థాయిని పెంచాలన్నారు. మంచినీటి వసతి కల్పించాలని, కాలువలలో పూడిక తీయడం లేదని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని తదితర చిన్న చిన్న సమస్యలను మండల స్థాయి అధికారులే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అర్జీదారులు కలెక్టరేట్‌కు వచ్చే వ్యయప్రయాసలు తగ్గించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సర్వీసులందించేందుకు కృషి చేయాలని సూచించిందన్నారు.
మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు
లిల్1) గోస్పాడు మండలం కానాలపల్లి గ్రామ నివాసి జి నర్సింహులు తన వికలాంగత్వ కుమారుడు త్రిపురలో నీట్ బిటెక్ చదువుతున్నాడని... ప్రతి నెల వేలిముద్రలు వేసి పెన్షన్ తీసుకోవడానికి గ్రామానికి రావడం ఇబ్బందికరంగా ఉందని సమస్యను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ ను కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇందుకు సంబంధించి చదువుతున్న విద్యార్థి అకౌంట్లోనే పెన్షన్ మొత్తం జమ చేసే అంశంపై సెర్ఫ్ సీఈఓకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా డిఆర్డిఏ పీడిని కలెక్టర్ ఆదేశించారు.
2) గోస్పాడు మండల నివాసి పెద్ద సుబ్బయ్య తాను ఒక కాలు పోగొట్టుకొని వికలాంగత్వంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రై సైకిల్ మంజూరు చేయాల్సిందిగా కలెక్టర్ ను కోరగా.... కలెక్టర్ వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం లోగా ట్రై సైకిల్ పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ట్రై సైకిల్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు నివేదించారు.
3) గోస్పాడు మండలం ఎం. కృష్ణాపురం గ్రామ నివాసి భీమిరెడ్డి శంకర్ రెడ్డి తన తండ్రికి 13 సంవత్సరాల నుండి పక్షపాతంతో మంచాన ఉన్నాడని... అప్పట్లో 5000 రూపాయలు పెన్షన్ ఇచ్చే వారిని ప్రస్తుతం 3000 రూపాయలు ఇస్తున్నారని... 5000 రూపాయలు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ



కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
4)గోస్పాడు మండల కేంద్రములోనీ ఎస్సీ కాలనీ వాసుల ఇళ్ళ పక్కన ఉన్న కాల్వలో పూడిక తీయక పోవడం వల్ల ఆ మురికి నీరు ఇళ్లలోకి వస్తున్నాయని, అలాగే వర్షం పడితే ఇళ్లలోకి నీటితో పాటు విషపురుగులు వస్తున్నాయని వీటి వల్ల పిల్లలు, పెద్దలు భయభ్రాంతులకు గురౌతున్నారని.... మా సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ వాసులు కలెక్టర్ ను కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.
మండల స్థాయి స్పందన కార్యక్రమంలో 29 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు సైమాన్, ఎంపీడీవో భాస్కర్, తాసిల్దార్ విజయ శేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# 119 కోట్ల అవినీతి మీద టిడిపి పార్టీ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు.

**-తమ నాయకుడు చంద్రబాబు నిప్పు అనే చెప్పే టిడిపి పార్టీ నాయకులు ఎక్కడికి వెళ్ళారు....**

**-తాను నిప్పు - తన కొడుకు పప్పు అని చెప్పుకొనే చంద్రబాబు 119 కోట్ల రూపాయల అవినీతి భాగోతం గురించి ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు బాబు.**

**-2014 నుంచి 2019 వరకు జరిగిన అవినీతి మీద పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలి.**

**-అవినీతి కి పాల్పడిన టిడిపి పార్టీ గుర్తును ఎన్నికల కమిషన్ బ్లాక్ లాస్ట్ లో పెట్టి,పార్టీ గుర్తును రద్దు చేయాలి.**

**-చంద్రబాబు పి ఏ పెండ్యాల శ్రీనివాస్,మనోజ్ వాసుదేవ్ పార్థసాని ను విదేశాలకు పారిపోవడం వెనుక చంద్ర బాబు హస్తం ఉంది.**

**-త్వరలోనే చంద్ర బాబు కూడా విదేశాలకు పారిపోవచ్చు.**

**-చంద్ర బాబు పాస్ పోర్ట్ ను స్వాధీనం చేసుకొని లుక్ ఔట్ నోటీస్ లు ఇవ్వాలి.**




ఆంధ్రప్రగతి బనగానపల్లె సెప్టెంబర్08:
బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఇన్కమ్ టాక్స్ శాఖ వారు 119 కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కు నోటీసులు అందించడం జరిగిందని నోటీసులు అందించిన తర్వాత నుంచి ఇప్పటివరకు కూడా రాష్ట్రంలో ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు కూడా నోరు విప్పడం లేదని మీరు నోరు ఎందుకు విప్పడం లేదో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. 119 కోట్ల అవినీతి భాగవతంలో షాపూర్ జి పల్లంజీ, ఎల్ అండ్ టి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పూర్తిస్థాయిలోకి వెళితే అర్థమవుతుందని చెప్పారు. కేవలం చదరపు అడుగుకు పట్టణంలో కాంట్రాక్టర్లు 2000 రూపాయలు తీసుకోవడం జరుగుతుందని అయితే వాటిని ఇష్టం వచ్చినట్లు అధికంగా కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం జరిగిందని వాటి వల్ల వచ్చిన డబ్బును బినామీ పేర్లతో షెల్ కంపెనీల ద్వారా 119 కోట్ల రూపాయలను తమ అనుచరుడు పర్సనల్ సెక్రటరీ అయిన పెండ్యాల శ్రీనివాస్ ద్వారా మొత్తం చంద్రబాబు నాయుడుకు అందడం జరిగిందని ఈడీ శాఖ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే మరికొంత అవినీతి భాగవతం చిట్టా మొత్తం బయటికి వస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. 119 కోట్ల అవినీతి భాగవతంలో ఐటీ శాఖ ద్వారా తనకు ఎక్కడ నోటీసులు వస్తాయో అని ముందే తెలుసుకున్న చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళికబద్ధంగా పుంగనూరులో రావణకాష్టంలా రెచ్చగొట్టే ప్రసంగం తో చంద్ర బాబు నాయుడు అక్కడ దుశ్చర్యలకు పాల్పడడం జరిగిందని అలాగే ఎక్కడికి వెళ్ళినా కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని, మంత్రులను, శాసనసభ్యులను అసభ్య పదజాలాలతో ప్రసంగాలు చేయడం దీన్నిబట్టి చూస్తుంటే చంద్రబాబు నాయుడు ఎంత ప్రస్టేజ్ లో ఉన్నారో మనకు తెలిసిపోతుందని చెప్పారు. టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 119 కోట్ల అవినీతి భాగవతాన్ని ప్రజలు మర్చిపోవాలని చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో కూడా వైఎస్ఆర్ పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద దాడులకు పాల్పడం రెచ్చగొట్టే విధంగా టిడిపి పార్టీ నాయకులను కార్యకర్తలను ఉసిగొల్పడం జరుగుతుంది అని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం జరిగిందని ఆ అధికారంలో ఉన్నప్పుడు చంద్ర బాబు,లోకేష్, శాసనసభ్యులు ,మంత్రులు చేసినటువంటి అవినీతి భాగవతం మొత్తాన్ని పూర్తిస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేపడితే తెలుగుదేశం పార్టీ అవినీతి భాగవతం మొత్తం బట్టబయలవుతుందని చెప్పారు. 119 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినటువంటి తెలుగుదేశం పార్టీ నీ బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా తెలుగుదేశం పార్టీకి కేటాయించిన గుర్తును ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యాగంటి దేవస్థానం పాలకమండలి చైర్మన్ తోటా బుచ్చిరెడ్డి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు సన్నల జనార్ధన్ రెడ్డి, పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, అత్తర్ జాహీద్ హుస్సేన్, ఖానిక్ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడయాత్ర.




ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబరు08:
కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సెప్టెంబర్ 7 సంవత్సరం పూర్తయిన సందర్భంగా , నంద్యాల పట్టణంలో ఎనిమిది 8. కిలోమీటర్లు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు %డ% ఏఐసీసీ మెంబర్ జ .లక్ష్మీ నరసింహ యాదవ్ పాదయాత్ర చేపట్టారు.పాదయాత్రలో పాల్గొన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులకు నా కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు నంద్యాల జిల్లా ఎస్పీకి డి.ఎస్.పి కి నంద్యాల పట్టణంలో ఉన్న సిఐ ఎస్ఐ పోలీస్ వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు.

## కర్నూలు మార్కెట్ యార్డ్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని.

**-కొత్త దుకాణాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 08:
ఈరోజు కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో "మార్కెట్ కమిటీ పాలక మండలి బడ్జెట్ సమావేశం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,నగర మేయర్ బీవై.రామయ్య ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.సమావేశం అనంతరం దాదాపు 10 కొత్త దుకాణాలకు భూమిపూజ చేశారు ఎమ్మెల్యే అనంతరం మార్కెట్ యార్డులో పర్యటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 న చెరుకు రైతుల ర్యాలీ

(జహీరాబాద్
.ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ప్రతిసారి మనల్ని మాయ చేస్తూనే ఉన్నారు.గతంలో మంత్రివర్యులు హరీష్ రావు సమక్షంలో సమావేశం నిర్వహించి బకాయిలు చెల్లించి ఫ్యాక్టరీ నడిపిస్తాం అని ప్రకటించినా ఇంతవరకు అమలుకాలేదు.కనీసం దాని గురించి విచారణ చేసే నాయకుడు కూడా లేదు అని చెరుకు రైతు సంఘం నాయకులు విమర్శించారు. శుక్రవారం పి వి ఆర్ గార్డెన్ లో సమావేశంలో పలువురు మాట్లాడుతూ .రైతులు మీడియా సమావేశంలో సోషల్ మీడియాలో మెసేజ్ లు పెడితేగాని చర్చకు రావటంలేదు అని అన్నారు. అసలు ప్రభుత్వం కానీ ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి ఏ మాత్రం లేదు అన్నారు. మాయమాటలకు మోసపోయే ఓపిక సహనం నశించిపోయింది.కావున మొత్తం బకాయిలు చెల్లించినా ఫ్యాక్టరీ పునః ప్రారంబించే వరకు ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించాం. అని తెలిపారు ఈ నెల12 మంగళవారం నాడు మొదటి విడతగా జహీరాబాద్ లో భారీ ర్యాలీ ఉంటుంది.తరువాత రోడ్డు దిగ్బంధం..ఇలా విడతలవారీగా ఉద్యమిస్తామని అన్నారు.



# నంద్యాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత నాది.

దనంద్యాల అనేక పుణ్యక్షేత్రాలకు నిలయం.
దేశంలో ఎందరో నేతలు గెలిచిన గడ్డనంద్యాల.
పీవీ నరసింహారావు నంద్యాల నుండి పోటీ చేసి దేశ ప్రధాని అయ్యారు. పివి నరసింహారావు పోటీ చేసిన సమయంలో తెలుగుదేశం పార్టీ పోటిచేయలేదు.
నంద్యాలకు సండే ఎమ్మెల్యే ఏమైనా చేశారని అడుగుతున్నా.
నంద్యాల,కర్నూల్ అభివృద్ధి చేసింది టిడిపి.ఓర్వకల్ లో విమానాశ్రయం మా హయంలోనే పూర్తి చేస్తే మేము వేసిన శిలాఫలకాలు తీసేసి వైసిపి ప్రభుత్వం తాను వేసినట్టుగా శిలాఫలకాలు వేసుకున్నది.
10 వేళ ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేస్తే ఏమి చేశారని ప్రశ్నించారు.
టీడీపీ పాలనలో365 ఇంటిగ్రేటెడ్ పార్క్ తీసుకొచ్చాం.
వైసీపీపాలనలోకర్నూల్ ,నంద్యాలకు ఒక్క ఇండస్ట్రీ వచ్చిందాఅని ప్రశ్నించారు?
ఉన్న ఇండస్ట్రీలు లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్.
ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క ఇరిగేషన్ ప్రాజక్టు పూర్తిచేసారా అని ప్రశ్నిస్తూ? టిడిపి పరిపాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం 12 వేళ కోట్లు ఖర్చు పెట్టింది టిడిపి అన్నారు.
ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ రైతుల పొట్ట కొట్టిన రాయలసీమ ద్రోహి జగన్ అన్నారు.గోదావరి,కృష్ణా డెల్టా ద్వారా శ్రీశైలం కు నీటిని తీసుకొచ్చిన ఘనతటిడిపిది
రాష్ట్రంలో రైతు పరిస్తితి గమనించండి.
టమోటా కేజీ ఒక్క రూపాయి కి రావడంతో రైతులు రోడ్లపై పడేశారు.ఛార్జీలు, నిత్యావసర వస్తువుల కు బాదుడే,బాదుడు.
విద్యుత్ ఛార్జీలు 8 సార్లు పెంచారు.కరెంట్ ఛార్జీలు ఎన్నికల ముందు పెంచమని చెప్పిన జగన్ ఇప్పటికీ 8 సార్లు పైగా కరెంటు చార్జీలు పెంచారన్నారు.
ఫ్యాన్ ను వెనక్కు తిప్పితే రాష్ట్రం బాగుపడుతుంది.
టిడిపి పాలనలో వర్షాలు పడకపోయినా రైతులకు నీళ్ళు ఇచ్చాం,కరెంట్ ఇచ్చాము.
అధికారం అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని
వైసిపి నాయకుల బట్టలు విప్పి ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడుతా అన్నారు.
సోలార్ కరెంట్,గాలితో,నీళ్లతో ఉత్పత్తి చేసే దమ్ము లేని వైసిపి ప్రభుత్వానికి లేదన్నారు.
విద్యుత్ ధరలు తగ్గిస్తాము.ఉచిత ఇసుక టిడిపి ఇచ్చింది.
వైసీపీ నాయకులు రాష్ట్రంలో ఇసుక దందా నడుపుతున్నారు.
ఇసుక కొరత ఏర్పడడం వల్ల 40 లక్షల మంది ఉపాధి కోల్పోయారు అన్నారు.
తనకు చెందిన భారతి సిమెంట్ ధరలు పెంచుకుంటూ పోతున్నారు.
ఆటో నగర్ ను ఏర్పాటుచేసిన ఘనత టిడిపిది
వైసీపీ పాలనలో ఆటో రంగం కుదేలైపోయింది.
ఆటోలకు పోలీసులు ఫైన్ లే,ఫైన్ లు.
గ్రీన్ టాక్స్ ,లైఫ్ టాక్స్ దోపిడీ.
మందు బాబులు మందు చూపిస్తున్నారు.మందుబాబులకు అన్యాయం చేశారు.ఎన్నికల ముందు మధ్య నిషేదం అన్నారు 60 రూపాయల క్వటర్ 200 చేశారు.తెలంగాణ,కర్ణాటక మద్యం వున్నాయా అని ప్రశ్నించారు. భూం,భూమ్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి సరికొత్త బ్రాండ్లను జగన్ సృష్టించారన్నారు.
మద్యం మీద వేల కోట్లు అప్పులు చేశారు.
సైకో ముఖ్యమంత్రి హయాంలో రోడ్లు,గుంతలే గుంతలు.
జగనన్న గుంతల స్కీం తీసుకొచ్చారు.
ఏ శాఖ మంత్రి అయినా సరిగ్గా పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు?
ఈఅపద్దాల ముఖ్య మంత్రికి ఓటు వేస్తారా.
ఎన్నికల ముందు ఇచ్చిన జగన్ హామీలు ఆడియో ద్వారా ప్రజలకు వినిపించారు.
మాయమాటల ముఖ్యమంత్రి మోసపూరిత వాగ్దానాలు విన్నారా,లేదా.అపద్ధాల కోరు చూడండి.ఢిల్లీ పెద్దల ముందు సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారు.
ప్రత్యేక హోదా ఊసెత్తని ముఖ్యమంత్రి జగన్.
పింక్ డిమాండ్ నా వద్ద వుందని అన్నారు.
బాబాయ్ హత్య ఎవరూ చేశారో నేటికీ తెలియని పరిస్తితి.మంత్రులు ను చూస్తే నవ్వు వస్తుంది.అప్పులకోసం ప్రదిక్షణలు చేస్తున్న .
బుగ్గన. గుమ్మనూ రు జయరామ్,సంబరాల రాంబాబు గురించి చెప్పినా తక్కువే.
మరో వైపు కోడి గుడ్డు మంత్రులు.
చిత్ర విచిత్రాల మంత్రులు.
నన్ను తిడితే మంత్రి పదవులు.
అబ్దుల్ కలాం కుటుంభం ఆత్మహత్య కలిసి వేసింది.
అబ్దుల్ కలాం కుటుంభం ఆత్మ శాంతించాలంటే వైసిపి నీ ఒడించండి.
మైనార్టీలకు వైసిపి ఏమి న్యాయం చేసింది.
10 లక్షల కుటుంబాలకు రంజాన్ తోపా ఇచ్చిన ఘనత టిడిపి దే.
బాబు సూరిటీ,భవిషత్ గ్యారెంటీ ఇస్తున్నాను అని హామీ ఇస్తున్నాను.
ప్రతి ఒక్కరినీ కాపాడుకునే బాధ్యత నాది.
అన్నా క్యాంటీన్ పెడితే తీసివేసిన వీరు మనుషులా,పశువులా, జంతువులా అని అన్నారు.
200 పెన్షన్ 2000 వేలు చేసింది ఎవరూ అని ప్రశ్నించారు.
10 ఇచ్చి 100 రూపాయలు దోపిడీ చేస్తున్నారు.చంద్రన్న కానుక,రంజాన్ తోఫా అందించాం.10 లక్షల కోట్ల అప్పువుంది.పేదవారి ఆదాయాలు లేకుండా చేశారు.మహా శక్తి ,మహిళలకు మహిళా నిధి,ఏడాదికి మూడు సిలిండర్ లు ఉచితంగా ఇస్తాను.మహిళలకు ఆర్టీసి బస్ ఉచిత ప్రయాణం మీ కోసమే చేస్తున్నాను.జాబ్ కావాలంటే బాబు రావాలి అనే విధంగా చేస్తాను.నిరుద్యోగ భృతి అందిస్తాను.
ప్రపంచంలో వున్న అన్ని సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకొచ్చి,వర్క్ అట్ హోమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.రైతులకు అండగా వుంటాను.సురక్షితమైన నీళ్ళు అందిస్తాం.సెల్ ఫోన్ లు తీసుకొచ్చిన ఘనత టిడిపి దే అన్నారు.విజన్ 2020 ద్వారా హైదరాబాద్ అభివృద్ధి చేశానని అన్నారు.పేదలకు జీవితాంతం అండగా వుంటాను.మాటలు కోటలు దాటుతున్నాయి.కూతుర్ల ను చూడడానికి 40 కోట్లు ఖర్చుపెట్టి నేను పేదవాడినీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్.10 వేళ ఇండ్లు మంజూరు చేసినా నేటికీ ఇల్లు ఇవ్వకుండా రంగులు మాత్రం వేసుకున్నారు.కుందూ పూడిక తీత పనులు ఆగిపోయాయి.రేషన్,మట్టి తవ్వకాలు సండే ఎమ్మెల్యే అనుచరులే చేస్తున్నారు.అన్ని కార్యాలయాల్లో ఎమ్మెల్యే అనుచరులకు మామూళ్లు.
నంద్యాల పూర్వవైభవం తీసుకొచ్చే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు.దసరా కు అన్ని వర్గాలకు న్యాయం చేసే మానిఫెస్టో అందిస్తాను.ఈ ప్రభుత్వం ఉంటే నరకం,బంగాళాఖాతం లో కలపండి.సైకో పోవాలి...తెలుగుదేశం రావాలి అనే నినాదాలు చేశారు.
ఎన్నికల సమయంలో టికెట్ల పని నేను చూసుకుంటాను అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల బహిరంగ సభలో పేర్కొన్నారు.



# నంద్యాలకు విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబు.

**- భారీ గజమాలతో స్వాగతం పలికిన టిడిపి నాయకులు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 08:
బాబు ష్యురిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి 6 గంటలకు నంద్యాలకు చేరుకున్నారు. నంద్యాల బైపాస్ టర్నింగ్ వద్ద టిడిపి నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో నంద్యాల టిడిపి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, మాజీ విత్తనాభివృద్ధి చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, నంద్యాల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు పోతురాజు రవికుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు. భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట కదిలారు. ర్యాలీ ఆర్ కె ఫంక్షన్ హాల్ మీదుగా చామకాల్వ, మునిసిపల్ కార్యాలయం, సంజీవనగర్, ఆర్ కె కలర్ లాబ్, శ్రీనివాస సెంటర్ ల మీదుగా ఖలీల్ టాకీస్ నుండి సభాస్థలి రాజ్ టాకీస్ సర్కిల్ కు చేరుకుంది. వేలాది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు వెంట కదిలారు. దారి పొడవునా పూల మాలలతో, పచ్చటి బెలూన్లతో బాబుకు ఘన స్వాగతం పలికారు. కిలోమీటరు ర్యాలీ దాదాపు గంటన్నర పాటు సాగింది. అనంతరం సభా ప్రాంగణానికి విచ్చేసినటువంటి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారు ప్రజలను ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేయడం జరిగింది .... ఈ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపిటిసి దేశెట్టి పాటిల్

(జహీరాబాద్ సెప్టెంబర్ 8 సంగారెడ్డి జిల్లా శాసనసభ కేంద్రమైన పట్టణ పరిధిలోని జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ శాంతి నగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకలు జెకె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ గుంజేటి ఎంపీటీసీ బొమ్మ దేశెట్టి పాటిల్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీటీసీ దేశెట్టి పాటిల్ ని నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, నిర్వాహకులు ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా బాల బాలికలు శ్రీకృష్ణ అవతారంలో నృత్య ప్రదర్శన చేయగా ముఖ్య అతిథి దేశెట్టి పాటిల్ ఆసక్తికరంగా తిలకించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథి దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ 8 వ సంఖ్యకు శ్రావణమాసంలో కృష్ణ పక్షం వస్తుందని, వీటన్నింటి కారణంగా శ్రీకృష్ణుడి పుట్టినరోజును కృష్ణష్టమి పేరు వచ్చిందని, ధ్వపార యుగంలో శ్రీకృష్ణుడు సుమారు 5 వెయ్యిల సంవత్సరాల క్రితం మదురలో జన్మించారని ఆయన



జీవిత కథ భగవద్గీత, భాగవత పురాణం వంటి గ్రంథాలలో పొందుపరిచారని ఎంపిటిసి దేశెట్టి పాటిల్ అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ విజయ్ రాథోడ్, సునీల్, రాజు, జగదీష్ సాగర్, రవికాంత్, దత్తు పాటిల్, శ్రీకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు..

# భరోసా కల్పించిన కాంగ్రెస్ నాయకురాలు త్రిష

చౌటకూరు) మండలంలోని గంగోజీపేట గ్రామంలో కాశపగ అమృతయ్య మృతి చెందడంతో త్రిష దామోదర్ సంతాపం తెలపడం జరిగింది అమృతయ్య కొడుకులకు భరోసానిచ్చింది అ ధైర్య పడొద్దు నేనున్నానని చెపింది మీకు అండగా నేనుంటానని కొండంత ధైర్యాన్ని నింపింది త్రిష ఆమె వెంట చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బాల గౌడ్ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా , జమాల్ సాబ్ , మజార్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ , సమ్మయ్య భాస్కర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు



మునిపల్లి) : మండలంలోని మొగ్దుంపల్లి, మక్త క్యాసారం, ఇబ్రహీంపూర్ గ్రామాల కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారంనాడు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్? సమక్షంలో బీఆర్?ఎస్?లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీకండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్?ఎస్?లో చేరిన వారిలో మొగ్దుంపల్లి బిజెపి మండలమైనార్టీ మోర్చా అధ్యక్షుడు నయీమ్, టిడిపి రాష్ట్ర యువత కార్యదర్శి ఇంతియాజ్ , మక్తక్యాసారం వార్డు మెంబర్ మోహన్, బొంతపల్లి శీను, ఇబ్రహీంపూర్ ఇర్ఫాన్, మోసిన్, మహేందర్ గౌడ్ తోపాటు సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్?ఎస్?లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్?పీటీసీ పైతర మీనాక్షి, బీఆర్?ఎస్? రాష్ట్రనాయకుడు పైతర సాయికుమార్, సర్పంచ్ మల్లేశం, బీఆర్?ఎస్? మండల ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, నాయకులు రామకృష్ణ, నాగేష్, ఆనంద్, నాగిశెట్టి , మాజీ సర్పంచ్ విఠల్?, మక్త క్యాసారం పార్టీ అధ్యక్షుడు గోపాల్, ఉప సర్పంచ్ ఊశయ్య , కిష్టయ్య, దావిద్, ఇబ్రహీంపూర్ పార్టీ అధ్యక్షుడు నాగన్న, ఉప సర్పంచ్ ఖుర్షిత్, సిరాజుద్దీన్, మోహిన్ శేఖర్, మొగ్దుంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జంషీద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 10000 పెంచాలి

**- సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం**



హైదరాబాద్) వికలాంగుల పెన్షన్ పదివేలకు పెంచాలని ఉచిత విద్యుత్తు ప్రయాణ సౌకర్యం కల్పించాలని శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి ఛైర్మెన్ ను నియమించాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఉద్యమం ఉధృతం చేయాలని రాజకీయ పార్టీలు, సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల సమస్యలపై రాజకీయ పార్టీలు వికలాంగుల సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బలమల్లేష్ బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి దయానంద్ రావు,ఎన్ పి ఆర్ డి అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఏం అడివ య్య, హిమొఫిలియో హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ వికలాంగుల విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఆకుల గోపాల్ తదితరులు మాట్లాడినారు.

వికలాంగుల సమస్యలపై తీర్మానాన్ని రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య ప్రవేశపెట్టినారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారనీ తెలిపారు .పెరుగుదలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న 4016 నుండి 10, 000లకు పెన్షన్ పెంచాలి ప్రతినెల 5వ తేదీలోపు పెన్షన్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే రాజు, కషప్ప, యశోద, బస్వరాజు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి దశరథ్, బి గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు టి గోపాల్, రంగారెడ్డి, భుజంగ రెడ్డి, శేశికల, జయలక్ష్మి, లింగన్న, బి స్వామి, జంగయ్య, రాజశేఖర్ గౌడ్, షైన్ బేగం, లతో పాటు వివిధ జిల్లాల నాయకులు కార్యకర్తలు, వికలాంగులు పాల్గొన్నారు

